సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 8 ఏప్రిల్ 2025 పేజీలు 8

## సంపద సృష్టి, వృద్ధిరేటుపై దృష్టిపెట్టడం ముఖ్యం

- ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త లక్ష్య సాధనకు కృషిచేయాలి
- ఎంఎస్ఎంఈలను పెద్దఎత్తున ప్రోత్సహించాలి
- సమాజ అవసరాలకు అనుగుణంగా విధుల నిర్వహణ ఉండాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



వివరాలు 2లో...






# సెల్లార్ లో... వైన్స్!

- కొత్త సిటీప్లానర్ రాకతోనే ఇంత అడ్డగోలా?
- కమర్షియల్ బిల్డింగ్ అపార్ట్‌మెంట్‌కు అనుమతులపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు?
- బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ అనుమతితో తెగించిన అపార్ట్‌మెంట్ యజమాని
- చేతులు మారిన లక్షలాది రూపాయలు అడ్డగోలు అనుమతులపై
- వీఎంసీ కమిషనర్ స్పందించాలని స్థానికుల డిమాండ్

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** కొత్త సిటీ ప్లానర్ రాగానే బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌లలో కొత్త ఉత్సాహం కనిపించినట్టుంది. తాజాగా గాయత్రీనగర్‌లో కమర్షియల్ బిల్డింగ్ అపార్ట్ మెంట్‌లో స్టిల్ట్‌లో ఏకంగా వైన్ షాపే తెరిచేశాడు ఓఘనుడు. సాధారణంగా ఒక అపార్ట్ మెంట్ నిర్మించేటప్పుడు సెల్లార్ లో కార్, టూవీలర్ పార్కింగ్ కోసం వదిలేస్తారు... అపార్ట్‌మెంట్ ప్లాన్‌లోనూ ఇదే అంశాన్ని ప్రస్తావిస్తారు. అయితే ఆ అపార్ట్ మెంట్ సెల్లార్‌లో ఎటువంటి నిర్మాణాలు చేయకూడదు. కాని నిబంధనలకు విరుద్ధంగా బిల్డింగ్ ఇన్ స్పెక్టర్ అనుమతి ఇచ్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా గాయత్రీ నగర్ మెయిన్ రోడ్డులో కమర్షియల్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టారు. ఈ అపార్ట్ మెంట్ అనుమతులపైన అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా రెండు రోజుల పాటు సెలవు దినాలు రావడంతో ఇంకేముంది అధికారులు ఎవరు ఇటువైపు కన్నెత్తి చూడరనే సదుద్దేశంతో సెల్లార్‌లో ఏకంగా వైన్ షాపే పెట్టేలా పెద్ద మొత్తంలో రెంట్ డబ్బులు వసూలు చేసి డీల్ చేసేసుకున్నాడు యజమాని. అయితే బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌కు ఈ విషయం తెలిసినా తెలియనట్టు మిగతా 2లో...




## ఆక్వా రంగంను ఆదుకునేందుకు అన్ని చర్యలు

- రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు

2



## మొవ్వలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

### పక్కాడ్రైనేజీకి ప్రణాళిక సిద్ధం చేయండి : జిల్లా కలెక్టర్ బాలాజీ

(మొవ్వ ఏప్రిల్ 7 మేజర్ న్యూస్)

స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రమైన మొవ్వ లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా గ్రామం లోని డ్రైనేజీలను పరిశీలించారు. గ్రామంలో డ్రైనేజీ సౌకర్యం లేక గుంతల్లో మురుగు నీరు నిల్వ ఉండి దోమలకు నిలయాలుగా మారాయని దీంతో రోగాల బారిన పడుతున్నామని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో పక్క డ్రైన్లు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. దీంతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గ్రామంలోకి వచ్చి పక్కడ్రైన్లు నిర్మాణానికి లెవెల్స్ తీసి ప్రణాళికలు సిద్ధం పనిలో అధికారులు నిమగ్నమైనారు. తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# క్రాంప్టన్ యొక్క 3-స్టార్ శక్తి ఆదా అవాన్సర్ స్విర్ల్ సీలింగ్ ఫ్యాన్‌తో మీ ఇంటిని తీర్చిదిద్దుకోండి




**విజయవాడ మేజర్ న్యూస్ :** కన్స్యూమర్ డ్యూరబుల్స్ విభాగంలో అగ్రగామిగా ఉన్న క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, తన కొత్త ప్రీమియన్ అవన్సర్ స్విర్ల్ సీలింగ్ ఫ్యాన్‌ను ప్రవేశపెట్టింది. ఇళ్లకు విలాసవంతమైన అనుభూతిని తీసుకురావడానికి రూపొందించబడిన ఈ ప్రీమియం ఇండక్షన్ ఫ్యాన్, శక్తివంతమైన సాంకేతికత, అత్యుత్తమ పనితీరును స్టైలిష్ సౌందర్యాన్ని మిళితం చేస్తుంది.ఒక బ్యాలెరినా నృత్య కళాకారిణి అందమైన నాట్యవిలాసం నుండి ప్రేరణ పొందిన అవాన్సర్ స్విర్ల్, చక్కదనం, డైనమిక్ కదలికను కలిగి ఉంటుంది. ఈ ప్రత్యేకమైన సౌందర్యం, దాని అసాధారణ పనితీరుతో కలిపి, అవాన్సర్ స్విర్ల్ ఏ ఇంటికి అయినా నిజంగా అద్భుత జోడింపుగా ఉంటుంది. తద్వారా ఇంటి సౌకర్యం, శైలిని పెంచుతుంది. మీరు ఉక్కబోత నుండి ఉపశమనం పొందాలను కుంటున్నా లేదా మండే ఉష్ణోగ్రతల నుండి ఇంటిని త్వరగా చల్లబరచాలనుకుంటున్నా క్రాంప్టన్ ప్రీమియన్ అవన్సర్ స్విర్ల్ అన్నిటి కీ ఆదర్శవంతమైన ఉత్పాదన. శక్తి సామర్థ్యం, గృహ సౌందర్యం మరింత ముఖ్యమైనవిగా మారుతున్నందున, వినియోగదారులు సమర్థవంతమైన చల్లదనాన్ని అందించడమే కాకుండా విద్యుత్ ఖర్చులను తగ్గించుకుంటూ వారి ఇంటి అలంకరణతో సజావుగా కలిసిపోయే సీలింగ్ ఫ్యాన్‌లను కోరుకుంటున్నారు. వర్షాకాలంలో ఉక్కబోత స్థాయిలు పెరగడంతో, ఫ్యాన్లు ముఖ్యమైన గృహోపకరణాలుగా మారాయి.

క్రాంప్టన్ ప్రీమియన్ అవాన్సర్ స్విర్ల్ సీలింగ్ ఫ్యాన్ ఈ డిమాండ్లను తీర్చడానికి రూపొందించబడింది. అత్యు త్తమంగా గాలిని అందించడంతో పాటుగా యాంటీ-డస్ట్ ఫినిషింగ్‌ను అంది స్తుంది. ఇది విభిన్న శ్రేణి ఇంటీరియర్ శైలులను పూర్తి చేసే అధునాతన డిజైన్‌తో జత చేయబడుతుంది. దీని 3-స్టార్ శక్తి-ఆదా ఫీచర్లు సౌకర్యం, సరసమైన ధర రెండింటినీ కోరుకునే విలువైన వినియోగదారులకు దీన్ని మరింత మెరుగైన ఎంపికగా చేస్తాయి.క్రాంప్టన్ అవన్సర్ స్విర్ల్ తో మీ ఇంటిని పూర్తిగా మార్చుకోండి, ఇది సౌందర్యంపై దృష్టి సారించి, ఏ అలంక రణనైనా మెరుగుపరిచే సొగసైన, ఆధునిక రూపాన్ని కలిగి ఉంటుంది. ఈ ఫ్యాన్ ఇతర ఉత్పత్తుల నుండి విభిన్నంగా నిలుస్తుంది. ఇందులో అద్భుతమైన ఫీచర్లు ఉన్నాయి.

**సాటిలేని విధంగా గాలి:** అత్యంత సవాలుతో కూడిన పరిస్థితుల్లో కూడా, ఈ ఫ్యాన్ యొక్క 225 సీయంయం యొక్క అత్యుత్తమ ఎయిర్ డెలివరీ ఆదర్శవంతమైన గాలి సౌకర్యాన్ని నిర్ధారిస్తుంది.

**శక్తి ఆదాను పునర్నిర్వచించడం:** బీఈఈ 3-స్టార్ రేటింగ్ గణనీయమైన శక్తి ఆదాను అందిస్తుంది. ఈ ఉత్పాదనని పర్యావరణ బాధ్యత కలిగిన వినియోగదారులకు సుస్థిరమైన ఎంపికగా చేస్తుంది. సౌకర్యం విషయంలో రాజీ పడకుండా విద్యుత్ బిల్లులను తగ్గించడంలో సహాయపడుతుంది. **డ్యూరాటెక్ టెక్నాలజీ:** అవాన్సర్ స్విర్ల్ అనేది క్రాంప్టన్ డ్యూరాటెక్ టెక్నాలజీ ద్వారా శక్తిని పొందుతుంది, ఇది కావలసిన బలమైన పనితీరును, దీర్ఘ కాలిన జీవితాన్ని ఇచ్చే ఉన్నతమైన మోటార్ భాగాలను ఉపయోగిస్తుంది.

**5 ఏళ్ల వారంటీ:** ఈ అద్భుతమైన ఉత్పాదన 5 సంవత్సరాల డ్యూరాటెక్ వారంటీతో వస్తుంది. ఇది కొనుగోలుదారు సంతృప్తి పట్ల క్రాంప్టన్ యొక్క అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది. కంపెనీ కొత్తగా ప్రారంభించిన ఉత్పాదన గురించి క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, హోమ్ ఎలక్ట్రికల్స్ & పంప్స్ బిజి నెస్ హెడ్ రజత్ చోప్రా మాట్లాడుతూ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగంలో విసూత్నత, విశ్వసనీయతకు పర్యాయపదమైన అయిన క్రాంప్టన్ బ్రాండ్‌లో ఇంజనీరింగ్ నైపుణ్యం, డిజైన్ అధునాతనత ద్వారా రోజువారీ జీవితాన్ని ఉన్నతీకరించే ఉత్పత్తులను రూపొందించడానికి మేం కృషి చేస్తున్నాం. అవాన్సర్ స్విర్ల్ సీలింగ్ ఫ్యాన్ ఈ నిబద్ధతను సూచిస్తుంది. అధునాతన సాంకేతికతను సొగసైన డిజైన్‌తో సజావుగా మిళితం చేస్తుంది. ఈ ప్రీమియం ఫ్యాన్ ఇంటి సౌందర్యాన్ని మెరుగుపరుస్తూ అసాధారణ పనితీరును అందించడానికి రూపొందించబడింది. శక్తి ఆదాపై దృష్టి సారించి కచ్చితమైన హస్తకళను కలపడం ద్వారా, కార్యాచరణకు మించి ఉండే ఫ్యాన్‌ను మేం సృష్టించాం - ఇది మీ ఇంట్లోకి విలాసాన్ని, శైలిని తెస్తుంది" అని అన్నారు.క్రాంప్టన్ అవాన్సర్ స్విర్ల్ సీలింగ్ ఫ్యాన్ 6 కొత్త రంగులలో లభిస్తుంది - కాంచ్ క్రీమ్, ఐస్ కాఫీ, షాడో గ్రే, డార్క్ సఫైర్, అమెరికానో బ్రౌన్, కోకో గోల్డ్. ఈ ఉత్పాదన ఎమ్మార్పీ ధర రూ. 7499. ఇది అన్ని క్రాంప్టన్ అధీకృత రిటైల్ అవుట్‌లెట్‌లు, ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో లభిస్తుంది.

## పాలీక్యాబ్ ఇండియా నుంచి సూపర్ ఆర్‌ఓఐ ఫ్యాన్లు



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎలక్ట్రికల్ సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉన్న పాలీక్యాబ్ ఇండియా, సూపర్ ఆర్‌ఓఐ శ్రేణిని విడుదల చేయటం ద్వారా ఫ్యాన్ కేటగిరీలో తమ కార్యకలాపాలను మరింతగా విస్తరించింది. కొత్త ప్రమాణాలను నిర్దేశించటానికి రూపొందించబడిన ఈ వ్యూహాత్మక కార్యక్రమం, ఫ్యాన్ల కేటగిరీ కోసం పెట్టిన పెట్టుబడిపై రాబడి (ఆర్‌ఓఐ)ని పునర్నిర్వచించడం ల క్ష్యంగా పెట్టుకుంది. ఈ శ్రేణి అధిక పనితీరు, మెరుగైన రీతిలో విద్యుత్ ఆదా, ఆధునిక సౌందర్యానికి వాగ్దానం చేస్తుంది.

## నందివాడ మండలం పుట్టగుంటలో రోడ్డు ప్రమాదం

### ఒకరి మృతి 10 మందికి గాయాలు



**నందివాడ,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పుట్టగుంట గ్రామం వద్ద ఆటో బోల్తా కొట్టడంతో జరిగిన ప్రమాదంలో ఒకరి వ్యక్తి మృతి చెందగా,10 మందికి గాయాలయ్యాయి. గుడివాడలోని ఓ కార్పొరేట్ పాఠశాలలో వంట పని ముగించుకొని ఆరిపిరాల గ్రామం తిరిగి వెళుతుండగారోడ్డుపై అడ్డుగా వస్తున్న గేదెను తప్పించే క్రమంలో, అదుపుతప్పిన ఆటో పుట్టగుంట గ్రామం వద్ద బోల్తా కొట్టింది. ప్రమాదంలో కోసం వెంకటేశ్వరరావు (35) అనే వ్యక్తి ఘటన స్థలంలోనే మృతి చెందాడు.క్షతగాత్రులను 108 వాహనం ద్వారా గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించిన వైద్యులు, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ తరలించారు. ఆటో అదుపు తప్పడంతోనే ప్రమాదం జరిగిందని గాయపడిన ప్రయాణికులు చెప్పున్నారు. కేసు నమోదు చేసిన నందివాడ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## శస్త్రచికిత్స చేయించుకున్న వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే



**పామర్రు ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు తండ్రి ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోగా పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆయన త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా కుమార్ రాజా ఆకాంక్షించారు.

## విద్యాభ్యాసానికి రూ.25 వేలు ఆర్థిక సహాయం



**పమిడిముక్కల ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ :** విద్యాభ్యాసానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఇరువురు చిన్నారుల విద్యాభ్యాసానికి ముందుకు వచ్చి తన దాతృత్వంతో సహకారం అందించడం అభినందనీయమని పమిడిముక్కల ఎస్సై బి.శ్రీను పేర్కొన్నారు. మండల పరిధిలోని పెనుమత్స గ్రామానికి చెందిన చిలకపాటి నాగార్జున కుమార్తె తులసిప్రియ కుమారుడు మణికంఠ లు చదువుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన స్వర్గీయ చెరుకూరి వెంకటేశ్వరరావు సతీమణి బేబీ సరోజినీ వీరి విద్యాభ్యాసానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎస్సై శ్రీను చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై, పలువురు గ్రామస్తులు ఆర్థిక సహాయం అందించిన బేబీ సరోజిని ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మొవ్వ రాము, చింతమనేని రాంబాబు, గాజుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సామ్‌సంగ్ నుంచి బెస్పోక్ ఏఐ లాండ్రీ వెంటెడ్ కాంబో

**విజయవాడ మేజర్ న్యూస్ :** సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ తమ బెస్పోక్ ఏఐ లాండ్రీ ఉపకరణాల శ్రేణి బెస్పోక్ ఏఐ లాండ్రీ వెంటెడ్ కాంబోకు ఆల్-ఇన్-వన్ వాషర్, ఎలక్ట్రిక్ డ్రైయర్‌ను జోడించినట్లు ప్రకటించింది. ఏడు అంగుళాల ఏఐ హోమ్ టచ్‌స్క్రీన్‌తో కూడిన ఈ మిశ్రమ యూనిట్ వాషింగ్, డ్రైయింగ్ మధ్య లాండ్రీని బదిలీ చేయవలసిన అవసరాన్ని తొలగిస్తుంది. "సామ్‌సంగ్ వద్ద, జీవితాన్ని సులభతరం చేసే, మరింత సమర్థవంతమైన స్థిరమైన స్మార్ట్ హోమ్ సొల్యూషన్‌లను సృష్టించడం మా లక్ష్యం. అదే అదే సమయంలో పనితీరు, శైలి రెండింటిలోనూ ఇంటి ప్రాంగణాన్ని తదుపరి స్థాయికి తీసుకుని వెళ్లాలనుకుంటున్నాం" అని సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్‌లో డిజిటల్ ఉపకరణాల వ్యాపారం కోసం ఈవిపి, ఆర్ అండ్ డి హెడ్ జియోంగ్ సీయుంగ్ మూన్ అన్నారు. లభ్యత, ముందస్తు ఆర్డర్లు సామ్‌సంగ్ యొక్క బెస్పోక్ ఏఐ లాండ్రీ వెంటెడ్ కాంబో రెండు ప్రీమియం రంగుల్లో వస్తుంది.

## 6-10 శాతం మంది మాత్రమే అగ్రశ్రేణి వ్యవసాయ కంపెనీల్లో పనిచేస్తున్నారు



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అహ్మదాబాద్ (ఐఐఎంఏ), గోద్రేజ్ డిఈఐ ల్యాబ్‌ల సహకారంతో వైవిధ్యభరితమైన ఆర్ అండ్ డి -కేంద్రీకృత ఆహారం, వ్యవసాయ-వ్యాపార సమ్మేళనం అయిన గోద్రేజ్ అగ్రోవెట్ లిమిటెడ్ (గోద్రేజ్ అగ్రోవెట్), తమ రెండవ వ్యవసాయ మహిళా సదస్సులో "వ్యవసాయ వ్యాపారంలో మహిళలు - అవకాశాలు, సవాళ్లు" అనే నివేదికను విడుదల చేసింది. భారతదేశ వ్యవసాయ శ్రామిక శక్తిలో మహిళలు 64.4 శాతం ఉన్నారని, అయినప్పటికీ అగ్ర వ్యవసాయ, వ్యవసాయ సంబంధిత కంపెనీలలో 6 శాతం నుండి 10 శాతం మంది మాత్రమే పనిచేస్తున్నారని నివేదిక వెల్లడించింది. ఈ నివేదికపై గోద్రేజ్ అగ్రోవెట్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్ సింగ్ యాదవ్ మాట్లాడుతూ, మహిళల మార్గదర్శకత్వాన్ని ప్రోత్సహించడం, పరిశ్రమ అవసరాలకు నైపుణ్యాలను సమలేఖనం చేయడం, సమ్మిళిత పర్యావరణ వ్యవస్థలను పెంపొందించడం ద్వారా, అర్థవంతమైన మార్పును నడిపించడం, స్థిరంగా, సమానమైన రంగాన్ని నిర్మించడం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.

## అధునాతన ఫీచర్లతో అర్బన్ క్రూయిజర్ హైరైడర్



**విజయవాడ మేజర్ న్యూస్ :** అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌లో భద్రత, సౌకర్యం, సౌలభ్యాన్ని పునర్నిర్వచించే ఫీచర్ అప్‌గ్రేడ్‌లను ప్రవేశపెట్టినట్లు టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) వెల్లడించింది. భారతదేశపు మొట్టమొదటి సెల్ఫ్-ఛార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ ఎస్యువిగా గుర్తింపు పొందిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఇప్పటికే ఒక లక్ష వాహనాల అమ్మకాల మైలురాయిని దాటింది. ఇది దాని వినూత్న సాంకేతికత, అసాధారణమైన ఇంధన సామర్థ్యం, శక్తివంతమైన పనితీరు, ప్రీమియం డ్రైవింగ్ అనుభవంతో హృదయాలను గెలుచుకుంటూనే ఉంది. మెరుగైన ఫీచర్ అప్‌గ్రేడ్‌లతో కూడిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఆకర్షణీయమైన ప్రారంభ ధర రూ. 11.34 లక్షల (ఎక్స్ షోరూమ్)తో లభిస్తుంది.



## జాతీయ రహదారిపై అధ్వాన్న స్థితిలో సర్వీస్ రోడ్లు, వెలగని వీధి దీపాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**పమిడిముక్కల ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ :** విజయవాడ – మచిలీపట్నం జాతీయ రహదారిలో పలుచోట్ల ఫ్లైఓవర్ల వద్ద వీధి దీపాలు వెలగకపోవడం, సర్వీస్ రోడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం మచిలీపట్నంలో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో ఈ మేరకు శ్రీనివాస్ గౌడ్ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి ఫిర్యాదు చేశారు. ఈ జాతీయ రహదారిలో గురజాడ, గోపువానిపాలెం గ్రామాల వద్ద వీధిలైట్లు గత కొన్ని నెలలుగా వెలగకపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అలాగే గురజాడ నుండి ఉయ్యూరు వరకు సర్వీస్ రోడ్ల పక్కన మార్జిన్‌ల నిర్వహణ కూడా సక్రమంగా లేకపోవడం వల్ల ప్రయాణి కులు ప్రమాదాల బారినపడి మృత్యువాత పడుతున్నారని, కొంతమంది తీవ్ర గాయాల పాలవుతున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉయ్యూరు నుండి పామర్రు వరకు సర్వీస్ రోడ్ల సైడ్ మార్జిన్ ల నిర్వహణ, వీధి దీపాల ఏర్పాట్లు వంటి వాటిపై జాతీయ రహదారి నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ద్వారా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన వినతిపత్రంలో కలెక్టర్ ను కోరారు.

## వక్ఫ్ సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిముల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఉన్నందున బిల్లును వెనక్కి తీసుకోవాలని జామియా మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ నసీం ఘోరీ డిమాండ్ చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని కోరుతూ చల్లపల్లిలో సోమవారం ముస్లిం సోదరులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. జామియా మసీద్ నుండి వందలాదిగా ముస్లింలు తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ డి. వనజాక్షికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నసీంఘోరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం ఆస్తులపై, సంస్థలపై, తమ అధికారాలపై దాడి చేసే విధంగా రూపొందించబడిందని ఆందోళన వెలిబుచ్చారు.. ఈ చట్టపరమైన మార్పులు మైనారిటీల హక్కులను క్రమంగా క్షీణింప చేసే విధంగా ఉన్నాయని పేర్కొన్నారుఇప్పటివరకు వర్ఫ్ భూముల సర్వే అధికారాలు వర్ఫ్ కమిషనర్ వద్ద ఉండేవని ఇప్పుడు ఆ అధికారాన్ని కలెక్టర్లకు బదలాయించారన్నారు. ఈ సవరణ బిల్లును వెనక్కి తీసుకొని ముస్లిముల మనోభావాలను కాపాడాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్బు షరీఫ్, మగబుల్ సాబ్, ఆలిం రజ, మీర్ రిజ్వాన్, పఠాన్ కరీముల్లా ఖాన్, మహమ్మద్ కరీముల్లా, కమాల్, హమీద్, జహీర్ మాస్టర్,అర్షద్, రౌఫ్, గయాజ్ లతో పాటు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులందరూ పాల్గొన్నారు.

## ప్రజలకు, రైతులకు తాగునీరు, సాగునీటి సమస్యలు లేకుండా చూడండి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** వేసవి దృష్ట్యా ప్రజలకు, రైతులకు తాగునీరు, సాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదేశించారు. విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడిలోని శాసనసభ్యులు వారి కార్యాలయంలో జలవనరుల శాఖ,(ఇరిగేషన్), గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్.డబ్ల్యూ.ఎస్) అధికారులతో స్థానిక శాసనసభ్యులు కృష్ణప్రసాదు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధాన సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ప్రజలు, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# మహిళలు దీర్ఘకాలిక ఆరోగ్య శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్. శర్మిష్ట



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సోమవారం కృష్ణా మజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని డాక్టర్ ఎస్. శర్మిష్ట ఆధ్వర్యంలో 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ తల్లి, నవజాత శిశువుల ఆరోగ్యంపై దృష్టి సారించి నివారించ దగిన మరణాలను నియంత్రణ చేయాలని, మహిళల దీర్ఘ కాలిక ఆరోగ్య శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. తల్లి, పిల్లల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి,ఆ యుష్మాన్ భారత్', 'జాతీయ ఆరోగ్య మిషన్',పిఎంఎస్ఎంఏ, జేఎస్‌వై వంటి కార్యక్రమాల ద్వారా సిబ్బంది కృషి చేస్తున్నారని అన్నారు. గర్భిణి స్త్రీలకు పోషకాహారం, విశ్రాంతి, గర్భ ధారణ ప్రమాద సంకేతాలు, గర్భ సమయములో తీసుకొన వలసిన జాగ్రత్తలపై అవగాహనఅందజేయడం జరుగుతుందన్నారు. రక్త హీనత్ ముక్తి భారత్ ద్వారా కౌమార దశలో ఉన్నవారికి, గర్భిణి స్త్రీలలో రక్తహీనత నిర్ధారణ, చికిత్స వంటి సేవలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పునరుత్పత్తి, శిశు ఆరోగ్యం పోర్టల్ గర్భిణి స్త్రీలు, నవజాత శిశువులను ట్రాక్ చేయడానికి ప్రసవానికి ముందు ప్రసవం, ప్రసవానంతర సేవలు సకాలంలో అంద జేయడానికి తోడ్పడుతుందని తెలియజేసారు. అలాగే ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నినాదమైన 'ఆరోగ్య కరమైన ఆరంభం – ఆశా జనకభవిష్యత్తులు' అనే ఈ నినాదాన్ని ప్రజలలో తీసుకెళ్ళాలని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి పరాసుపేట సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమములో కార్యాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఎల్లవేళలా కృష్ణాజిల్లా పోలీస్




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల యొక్క సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే సదుద్దేశంతో తలపెట్టిన "మీకోసం" కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో గల స్పందన సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ఉత్తర్వుల మేరకు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు నిర్వహించి, ఫిర్యాదుదారులు వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. సోమవారం మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదు చేయడానికి వచ్చే ఫిర్యాదుదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగింది. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు పోలీస్ సిబ్బంది తమ చేయి అందించి నడిపించుకొని తీసుకు వచ్చారు. ఈరోజు మీకోసం కార్యక్రమానికి మొత్తం 39 ఫిర్యాదులు వచ్చాయి.పోలీస్ కార్యాలయానికి వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్య యొక్క పూర్వాపరాలను తెలుసుకున్నారు. సంబంధిత పోలీస్ అధికారులను సత్వరంగా పరిష్కరించ వలసిందిగా తగు ఆదేశాలను జారీ చేసారు. వాటి యొక్క తీవ్రత ఆధారంగా వెంటనే విచారణ జరిపించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేసేలా చర్యలు చేపట్టమని అడిషనల్ ఎస్పీ తెలియజేశారు.

## దత్తత తీసుకున్న చిన్నారి ఆదిత్య, పోషణ, సంరక్షణకు, దత్తత తీసుకున్న, తల్లిదండ్రులు బాధ్యత వహించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్:** దత్తత తీసుకున్న చిన్నారి ఆదిత్య పోషణ, సంరక్షణకు బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ దత్తత తీసుకున్న తల్లిదండ్రులను కోరారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో హైదరాబాద్కు చెందిన పి అజయ్ కుమార్, శ్వేతా నిగమ్ లకు మచిలీపట్నం నగరంలోని శిశు గృహలో ఉన్నటువంటి సంవత్సరం వయసు గల ఆదిత్య అనే బాలుడిని అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిన్నారి బాలుడిని దత్తత తీసుకున్నందుకు దంపతులిద్దరిని అభినందించారు. ఇకపై ఆ బాలుడి సంరక్షణ బాధ్యత పూర్తిగా వారిపై ఉందన్నారు.2021 లో దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న ఆ దంపతులకు కేంద్ర ప్రభుత్వ దత్తత అధికృత సంస్థ– కారా అనుమతి లభించడంతో నేడు జిల్లా కలెక్టర్ నుండి ఆ చిన్నారిని దత్తత తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎంఎన్ వాణి, నోడల్ అధికారి భానుమతి, పరిపాలన అధికారీ అర్చిస్మ, ఎన్ఐసిపిఓ ప్రశాంతి, కేసు వర్కర్ ప్రేమ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఉండ్రపూడిలో పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం





**పామర్రు ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని ఉండ్రపూడి – పోలవరం అడ్డ రోడ్డు వద్ద గల శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో సీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకొని సోమవారం పెద్దఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, కార్యనిర్వహణాధికారి ఎమ్మెల్యే కుమార్ రాజాకు స్వాగతం పలికారు. దేవాలయంలో అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యేకు, ఇతర నాయకులకు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం స్థానిక దేవాలయ ప్రాంగణంలో జరిగిన కోలాటం ప్రదర్శనలో కొద్దిసేపు ఎమ్మెల్యే కుమార్ రాజా మహిళలతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కొద్దిసేపు వడ్డన చేస్తూ భక్తుల తో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారాజా తో పాటు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు మండల పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తాటిశెట్టి వెంకటేశ్వరరావు, మట్టా వెంకటేశ్వరరావు, వెన్నా శ్రీనివాసరావు, దాడి పవన్ కుమార్, కూనపరెడ్డి సుబ్బారావు, ఈడే గంటేశ్వరరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి పి.వి.ఎన్.వి.ప్రసాదరావు లు ఎమ్మెల్యే కుమార్ రాజాకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## జగదాంబ చిత్రపటం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే



**తోట్లవల్లూరు ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండల పరిధిలోని కుమ్మమూరు గ్రామంలో సోమవారం జరిగిన రామినేని జగదాంబ పెద్దకర్మ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జగదాంబ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామినేని వెంకట బసవ కుటుంబరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం





## ఏపీ ఎస్.డబ్ల్యూసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు

## జొన్నపాడు గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన రావి

**నందివాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి... ప్రజల సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు.మండల పరిధిలోని జొన్నపాడు గ్రామంలో రూ.43 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని సోమవారం ఉదయం పార్టీ నేత వెనిగండ్ల రామకృష్ణ, పార్టీ నాయకులతో కలిసి రావి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే అభివృద్ధికి దూరమైన గ్రామాల్లో కోట్లాది రూపాయలతో రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులు జరిగాయన్నారు. ముఖ్యంగా గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల వ్యవధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగినట్లు రావి తెలిపారు. గత ప్రభుత్వ చేతకాని పాలన వల్ల అస్తవ్యస్తమైన రాష్ట్రంలోని వ్యవస్థలను గాడిలో పెట్టిన సీఎం చంద్రబాబు, అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా రావి కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గుడివాడ పట్టణ అధ్యక్షుడు దిట్యాల రాంబాబు, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, యార్లగడ్డ రవి, చాట్రగడ్డ రవి, సింగరాల రాధాకృష్ణ, యేసుపాదం, ప్రదీప్, నంబూరి రాకేష్, మలిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గూడపాటి వెంకటేశ్వరరావు, మలిరెడ్డి నాగభూషణం రెడ్డి, సరిపల్లి ఉమామహేశ్వర రెడ్డి, భరద్వాజ్, దేశమాల శేఖర్, వన్నెం సరళ,బాబి, రాఘవరెడ్డి, అంజిరెడ్డి, విజయ్, దావీదు, వరప్రసాద్, నాగేశ్వరరావు, యంపీడీవో మల్లీశ్వరి, వీఆర్వో శేఖర్, పంచాయతీ సెక్రటరీ సందీప్, వీఓఆర్డీఓ భాష, ఏఈ సూరిబాబు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో "83" ఫిర్యాదులు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో సోమవారం ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 83 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలకు సంబంధించినవి 53, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 10, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 05,,, వివిధ మోసాలకు సంబంధించినవి 03, కొట్లాటకు సంబంధించినవి 01, ఇతర చిన్న చిన్న



వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 11, మొత్తం 83 ఫిర్యాదులును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

# అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో సానుకూలంగా పరిష్కరించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్:** ప్రజల నుండి అందే అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో సానుకూలంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, ఆర్ డి ఓ స్వాతి, మెప్మా పిడి సాయిబాబాలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)– మీకోసం కార్యక్రమం నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యలను వీలైనంత త్వరగా సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. అర్జీలను పరిష్కరిస్తే ఏ విధంగా పరిష్కరించారో ప్రతి అర్జీదారునికి వివరించాలని, వీలు కాని పక్షంలో కూడా కారణాలను తెలియజేస్తూ సవివరంగా జవాబును వారికి పంపించాలన్నారు.ప్రజల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందన్నారు.కలెక్టరేట్లో మొత్తం181 అర్జీలు స్వీకరించారు. ఇప్పటివరకు 20,390 అర్జీలు అందగా అందులో 18,384 పరిష్కరించారు. ఇంకను 2006 అపరిష్కృతంగా ఉన్నాయన్నారు పెండింగ్లో ఉన్న అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**అందిన అర్జీలలో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి:** పెడన పట్టణం పదో వార్డ్ కట్లపల్లి రోడ్డులో నివసి స్తున్న నారగం ప్రమీల రాణి తన భర్త ఆది నారాయణ గతంలో వృద్ధాప్య పింఛను పొందుతుండేవాడని, గత సంవత్సరం ఏప్రిల్ 23వ తేదీన మరణించారని, అప్పుడు మరణ ధ్రువీకరణ పత్రం కోసం అడిగినప్పుడు ఎన్నికల కోడ్ ఉన్నదని తర్వాత ఇస్తామని చెప్పారన్నారు. ఎన్నికల కోడ్ తర్వాత మరణ ధ్రువీకరణ పత్రం ఇచ్చారని, పలుమార్లు సచివాలయంకు వెళ్లి వితంతు పింఛను మంజూరు చేయాలని అడిగితే నవంబర్ నెల ఒకటో తారీకు నుంచి చనిపోయిన వారి భార్యలకు మాత్రమే వితంతు పింఛను రాయమని జీవో వచ్చిందని, తనకు వితంతు పింఛను ఇవ్వడానికి వీలు లేదని చెబుతున్నారని, వితంతు పింఛను మంజూరు చేయవలసిందిగా కోరుతూ అర్జీ అందజేశారు. పమిడి ముక్కల మండలం కపిలేశ్వరపురం శివారు ముదిరాజుపాలెం గ్రామానికి చెందిన గుడిసె నాగ శ్రీనివాసరావు మరి కొంతమంది గ్రామస్తులు కలిసి తమ గ్రామంలో సుమారు 175 కుటుంబాలు ఉన్నామని, అందరూ బి.సి. డి కేటగిరి ముత్రాసి కులానికి చెందిన వారమని,వ్యవసాయ పనులు చేసుకుని జీవిస్తున్నామని, తమ గ్రామం ప్రధాన గ్రామానికి దూరంగా పొలాల మధ్య ఉందని, స్మశాన భూమి లేక తమ బంధువులు మరణించినప్పుడు సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు జరుపుకునేందుకు తగిన స్థలము లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలియజేస్తూ తమకు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ విజ్ఞాపన పత్రం అందజేశారు. కృష్ణాజిల్లా బైండ్ల సంఘం అధ్యక్షులు నిడుమూరు పెద్దిరాజు షెడ్యూల్డ్ కులాలలోని ఒక కులం అయినా హిందూ బైండ్ల కులానికి కుల దృవీకరణ పత్రము మండల తాసిల్దార్ ఇవ్వడం లేదని, దీంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఆ పత్రం వారి నుండి పొందుటకు తగిన చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ అర్జీ అందజేశారు. గుడ్లవల్లేరు గ్రామస్తులు పోలవరపు వెంకటరావు మాట్లాడుతూ తాను గుడ్లవల్లేరు గ్రామపంచాయతీ ఏరియాలో రీ సర్వే నంబరు 241/1 లో ఉన్న 5 సెంట్లలో మండల రెవెన్యూ శాఖ విఆర్వో కార్యాలయం భవనం నిబంధనల ప్రకారం 5 లక్షల రూపాయలతో నిర్మించుటకు కాంట్రాక్టు తీసుకొని నిర్ణీత గడువులో నిర్మాణం పూర్తి చేసి కార్యాలయ భవనమును రెవిన్యూ శాఖ వారికి ఏప్రిల్ 2019లో అప్పగించానని, అయినప్పటికీ రెండుసార్లుగా మొత్తం 3 లక్షల రూపాయలు ఇచ్చారని, ఇంకనూ తనకు 2 లక్షల రూపాయలు రావాల్సి ఉందని, ఆ మొత్తంను ఇప్పించవలసినదిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి ఈఈలు నటరాజు,లోకేష్,డి ఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్టా, ఐ సి డి ఎస్ పి డి ఎంఎన్ వాణి, డిపిఓ అరుణ, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, దేవాదాయ శాఖ అధికారి సాంబశివరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తరాయుడు చెరువు గండి పూడ్చాలి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని అట్లప్రగడం గ్రామంలో పెల్లి కొడుకు గుట్ట, బండ్ల గట్టుకి మధ్యలో ఉన్న ఉత్తారాయుడు చెరువు గత 2 సం.ల క్రితం కురిసిన వర్షాల కు గండి పడడంతో వెంటనే చెరువు గండి పూడ్చాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ఇంత వరకు పూడ్చక పోవడం వలన చెరువు క్రింద సాగవుతున్న పొలాలు బీడు భూములుగా మారాయని చెరువులో నీళ్లు లేకపోవడంతో బోరు భావులు ఎండి పోయి మిర్చి, మొక్క జొన్న పంటలు ఎండిపోతున్నాయి అన్నారు. ఏ కొండూరు, కంభంపాడు, అట్లప్రగథ గ్రామాల పశువులకు తాగటానికి నీళ్లు లేక అల్లాడుతున్నాయన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి చెరువు కు పడ్డ గండి పూడ్చి పంటలను,, మూగ జీవాలను కాపాడాలని రైతు సంఘం నాయకులు యస్.రామకృష్ణా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు సంఘం నాయకులు పి.ఆనందరావు, దేశిరెడ్డి చిన్న లక్ష్మి రెడ్డి, యస్.వి.కే.రెడ్డి, పులగం ప్రభాకర్ రెడ్డి, బొమ్మేన శ్రీను, చావా విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** చీమలపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని రుచి చూసి, ప్రభుత్వం పంపిణీచేస్తున్న చిక్కిలను, తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సేవా సంఘం గౌరవ సలహాదారు తల్లపరెడ్డి కృష్ణారెడ్డి, మరీదు జమలయ్య, జగత్,ఎస్ఎంసి కమిటీ వైస్ చైర్మన్ భూక్య వెంకటేశ్వరరావు, సభ్యులు షేక్ హుస్సేన్ బాబు, పాఠశాల హెచ్ఎం స్వర్ణ కుమార్, ఉపాధ్యాయ సిబ్బందితో పాఠశాలలో అసంపూర్ణంగా ఉన్న భవనాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.త్వరలో ఈ సమస్య గురించి గౌరవ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని శ్రీనివాసరావు తెలిపారు.

## లాప్టాప్లను సద్వినియోగం చేసుకోవాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించే లాప్టాప్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ దివ్యాంగులను కోరారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో వృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 5 మంది దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా లాప్టాప్లు పంపిణీ చేశారు. లాప్టాప్లు పొందిన వారిలో కనుపర్తిపూడి రోహిత్, కాగిత విష్ణు సాయి, సింధు నాగబాబు, నోతక్కి కృష్ణకుమారి, జరుగు సుమతి ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత లాప్టాప్లను అందరూ సద్వినియోగం చేసుకొని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ :** పామర్రు మండలం కురుమద్దాలి గ్రామంలో జరిగిన పడమట చైతన్య కుమార్తె మొదటి జన్మదిన వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి చైతన్య కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్‌గా చంద్రశేఖర్ రెడ్డి



**నందివాడ,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ లోని మద్దూరి కన్వెన్షన్ సెంటర్లో అట్ట హాసంగా జరిగిన లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సమావే శంలో నందివాడకు చెందిన కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి లయన్స్ ఇంటర్నేషనల్ 320 హెచ్ జోన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. గవర్నర్ గంప నాగేశ్వరరా వు సమక్షంలో చంద్రశేఖర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు.నందివాడ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి గతంలో హయత్ నగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా సమర్థవంతంగా పనిచేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు ద్వారా అనేక అవార్డులు పొందారు.ఆంధ్రప్రదేశ్ కు చెందిన చంద్రశేఖర్ రెడ్డి ప్రతిష్టాత్మక లయన్స్ 320హెచ్ జోన్ చైర్మన్ గ నియమి తులు కావడంతో నందివాడ మండల ప్రముఖులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, గుడివాడ ఎన్జీవోస్ అసోసియేషన్ పెద్దలు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.గుడివాడ పరిసర ప్రాంతాల్లో కూడా వ్యక్తిగతంగా, లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు చేస్తానని ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

## పరమపదించిన రిటైర్ డిటి గౌతమ్ కుమార్



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు బ్రాహ్మణ సంఘ నాయకులు, రెవెన్యూ శాఖలో వివిధ స్థాయిల్లో పనిచేసిన రిటైర్ డిప్యూటీ తహశీల్దార్ వేమవరపు గౌతమ్ కుమార్(67) సోమవారం పరమపదించారు. గౌతమ్ కుమార్ కు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు. వేమవరపు గౌతమ్ కుమార్ స్వగ్రామం వేమవరం, గుడ్లవల్లేరు మండల రెవెన్యూ, గుడివాడ డివిజనల్ రెవెన్యూ కార్యాలయాలలో పలు హోదాలలో సేవలందించి, ఉత్తమ సీనియర్ అసిస్టెంట్ గా రాష్ట్ర ప్రభుత్వ అవార్డు ను అందుకున్న ప్రతిభాశాలి. రెవెన్యూ విషయ పరిజ్ఞాన నిధిగానేకాక, కార్యదక్షత, కార్యసిద్ధి మేళవించిన గౌతమ్ కుమార్ గుడ్లవల్లేరు మండల బ్రాహ్మణ సంఘానికి అధ్యక్షులుగా మూడు దశాబ్దాల సేవలు ఉన్నతమైనవి. శ్రావ్యమైన కంఠధ్వనితో పాటలు, పద్యాలు గానంచేసి, నాటకప్రదర్శనలలో ప్రేక్షకులను అలరించిన కళాత్మక హృదయుడు వేమవరపు గౌతమ్ కుమార్.శ్రద్ధాంజలి ఘటించిన అధికారులు, నాయకులు :రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దార్ గౌతమ్ కుమార్ మరణం పట్ల రెవెన్యూ అధికారులు, రాజకీయ ప్రతినిధులు తదితరులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వేమవరంలో స్వగృహంలో గౌతమ్ కుమార్ భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. గతంలో ముదినేపల్లి తహశీల్దార్ గా పనిచేసి నేడు గుంటూరు జిల్లాలో డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్న సత్యన్నారాయణరావు, కృష్ణా జిల్లాలో గ్రామ రెవెన్యూ అధికారులు సంఘ నాయకులు అల్లూరు రాము, రామసుబ్బయ్యలు పలువురు విచ్చేసి ఆయన సేవలు స్మరిస్తూ ఘన నివాళులు అర్పించారు. అలాగే గుడివాడ ఆర్డీవో కార్యాలయం డిటి బాలాజీ, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, గుడ్లవల్లేరు తహశీల్దార్ బి.లోకరాజు, ఆర్ఐ శివకుమార్, గుడ్లవల్లేరు మండల విఆర్వో సంఘ అధ్యక్షులు ఎస్. ప్రకాష్, నాయకులు వేణుగోపాస్వామి, భాస్కరరావు, మల్లికార్జున్, నాగరాజు, కె. వెంకటేశ్వర రావు, లక్ష్మయ్య, రవిశరత్, జయసూర్య, సూర్య నారాయణ నరసింహారావు, వసుంధరలు నివాళులర్పించారు. గుడ్లవల్లేరు ఎఎఎన్ఎమ్ వివిఆర్ఎస్ఆర్ హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాస మూర్తి, కొండలమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ తాళ్ళూరి మాధవ, గ్రామ ప్రముఖులు మన్నెం రాంబాబు, డాక్యుమెంట్ రైటర్స్ సత్యనారాయణ, ప్రసాద్ తదితరులు శ్రద్ధాంజలి ఘటించి, ప్రగాఢ సంతాపం తెలిపారు.

## పలు రామాలయాల వద్ద అన్న సంతర్పణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సీతారాముల కళ్యాణాన్ని కమనీయంగా జరుపుకున్న పలు రామాలయాలలో దివిసీమవ్యాప్తంగా సోమవారం భారీ అన్న సంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని అశ్వరావు పాలెం రామాలయం వద్ద నాలుగు వేల మంది భక్తులకు, వేకనూరు శివారు గుడివాక వారి పాలెం లోనీ రామాలయం వద్ద 1500 మంది భక్తులకు అన్న ప్రసాదాలను ఏర్పాటు చేయగా ఆయా ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో కావలసిన ఏర్పాట్లను స్వయంగా పరివేక్షించారు. అవనిగడ్డ రెండవ వార్డు లోని పట్టాభి రామాలయంలో సుమారు మూడు వేల మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# ధర్మ పరిరక్షణకు పాటు పడటమే శ్రీరామ పట్టాభిషేక పరమార్ధ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ధర్మ పరిరక్షణకు పాటు పడటమే శ్రీరామ పట్టాభిషేక పరమార్ధమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం నాగాయలంక మండలం భావదేవరపల్లిలో శ్రీ రామాలయంలో రాములవారి పట్టాభిషేక మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. ముఖ్య అతి ధిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ శ్రీరామచంద్రుడు ధర్మబ ద్ధంగా పరిపాలించి పాలకులకు మార్గదర్శి అయ్యారన్నారు. 1938లో తమ తాత మండలి వెంకట్రామయ్య, భోగాది అప్పారాయుడు, భోగాది శేషయ్య, అద్దంకి అమ్మన్న, బావిరెడ్డి ధర్మయ్య, భోగాది అంకాలరావు, బండ్రెడ్డి పిచ్చి య్య రామ భజన చేసుకుంటూ ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించి భావదేవరపల్లిలో శ్రీ రామలయాన్ని నిర్మించారని తెలిపారు. తమ తాత మం

### ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

### భావదేవరపల్లిలో రాములవారి పట్టాభిషేక మహోత్సవం

డలి వెంకట్రామయ్య ఆధ్యాత్మిక వారసత్వాన్ని తమ బాబాయి జనార్ధనరావు, ఆయన తరువాత తమ తమ్ముడు ఉదయ భాస్కర్ కొనసాగిస్తూ శ్రీరామ నవమి ఉత్సవాలు నిర్వహిస్తూ పట్టాభిషేక కార్యక్రమాన్ని ఈ సంవత్సరం నిర్వహించారని, అందులో పాల్గొనటం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ముఖ్య అతిధులు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ – విజయలక్ష్మి దంపతులచే శ్రీరాముల వారి పట్టాభిషేక మహోత్సవం జరిపిం చారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, సోదరుడు మండలి సత్యప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ రాములవారి ఊరేగింపు సందర్భంగా పల్లకి సేవ చేశారు. సర్పంచ్ మండలి ఉదయభాస్కర్ – స్వర్ణ దంపతులు, మండలి వెంకట్రామ్ – కృష్ణవేణి దంపతులు, వెంకట కాళేశ్వరరావు – విజయలక్ష్మి దంపతులు ఆయా కార్యక్రమాలు జరిపించారు. బ్రహ్మశ్రీ పెద్దిభట్ల భార్గవ శర్మ బ్రహ్మత్వంలో బ్రహ్మశ్రీ వఝల నాంచారయ్య శాస్త్రి ఆధ్వర్యంలో నిత్య పూజలు, అవపోశన, పూర్ణాహుతి, పట్టాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రారంభించారు. అచ్చిరెడ్డి ముత్తా, కృష్ణారెడ్డి ముత్తా, బండ్రెడ్డి ముత్తా, బావిరెడ్డి ముత్తా పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

## దివిసీమ నుంచి తీర్థయాత్రలకు 400 మంది భక్తులు




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ నుండి 400 మంది భక్తులు పది రోజులపాటు తీర్థయాత్రలకు సోమవారం బయలుదేరి వెళ్లారు.వేసవి లో కాశీ, అయోధ్య పరిసర ప్రాంతాలలోని పుణ్యక్షేత్రాలు సందర్శించేందుకు బయలుదేరిన బస్సులకు విశ్వహిందూ పరిషత్ ప్రతిని ధులు జెండా ఊపి తీర్థయాత్రలను ప్రారంభించారు. అవనిగడ్డ, నాగాయ లంక, కోడూరు మండలాలకు చెందిన భక్తులు స్థానిక వంతెన సెంటర్లో గల శ్రీ ప్రసన్న ఆంజనేయ దేవస్థానం ఏర్పాటు చేసిన ఏపీఎస్ఆర్టీసీ బస్సు లలో విజయవాడ రైల్వే స్టేషన్ వరకు ప్రయాణించి, జనవరి ఫిబ్రవరి నెలల్లో బుక్ చేసుకున్న ప్రకారం రైలు సోమవారము మధ్యాహ్నం రెండు గంటలకి విజయవాడలో బయలుదేరి అయోధ్య,బృందావనం, మధుర, ప్రయోగ,కాశి నైమిశారణ్యం ముగించుకొని 17వ తారీకు తిరిగి విజయవాడ చేరుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరి షత్ కృష్ణాజిల్లా మఠమందిర్ సహ ప్రముఖ్ అన్నపరెడ్డి కృష్ణ, జిల్లా ప్రాంత సమరసత సహ ప్రముఖ్ లింగం బసవ శంకర్రావులు యాత్రలకు వెళ్లే భక్తు లకు విశ్వహిందూ పరిషత్ కండువాలతో అభినందించి యాత్రకు వెళ్ళేవారికి సులభంగా దర్శనం బస ఏర్పాట్ల విషయంలో ఏమైనా ఇబ్బందులు జరిగితే మీరు వెళ్లే ప్రతి పుణ్యక్షేత్రం వద్ద విశ్వహిందూ పరిషత్ కార్యకర్త ఒకరు ఉంటారని వారిని సంప్రదిస్తే తగిన ఏర్పాటు చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రముఖ్ కమ్మిలి సుబ్రహ్మణ్యం కార్యకర్తలు గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : పిల్లల అభ్యసన సామర్థ్యం తల్లిదండ్రులు గ్రహించాలని ఎంఈఓ ఎన్ శివశంకర్ అన్నారు. సోమవారం స్థానిక నారాయణ ఈ – టెక్నో పాఠశాలలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన శివశంకరరావు మాట్లాడుతూ పిల్లల ప్రతిభ, ఆసక్తి, అభ్యసన సామర్ధ్యము లకు అనుగుణంగా ప్రోత్సహిస్తే సత్ఫలితాలు లభిస్తాయన్నారు. ఎంఈఓ–2 పిచ్చయ్య, స్కూల్ ఏజీఎం ఎస్.శ్రీనివాసరావు, జోనల్ కో–ఆర్డినేటర్లు హెప్సీబా, బి.మేరీ శ్రావణి, స్కూల్ ప్రిన్సిపాల్ చందన బాబూరావు లు ప్రసంగిస్తూ నేటి సమాజంలో పిల్లల నడవడిక తల్లిదండ్రులు గుర్తిస్తూ తగిన సూచనలు సలహాలు ప్రేమతో ఇవ్వాలన్నారు. ఏఓ ఆర్.వీ.వీ సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలలో యూకేజీ నుండి ఒకటో తరగతికి, 5వ తరగతి నుండి 6వ తరగతికి వెళ్లే విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందచేశారు. వైస్ ప్రిన్సిపాల్స్ మౌనిక, రత్న కుమారి లతో పాటు స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** పెరగనున్న వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం పంచాయతీ కార్యాలయం ఎదురుగా మండల రెవెన్యూ కార్యాలయం పక్కన ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ గొరుముచ్చు ఉమా, ఎంపీడీవో మరియాదేవిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమా మాట్లాడుతూ రోజురోజుకీ పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ చలివేంద్రాలు ప్రజల దప్పికను తీర్చేందుకు ఎంతగానో దోహదపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి, పంచాయతీ కార్యదర్శి అనిత, పంచాయతీ సిబ్బంది, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ విహార్ ప్రిన్సిపల్ సూర్యతేజకు గౌరవ డాక్టరేట్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** శ్రీ విజ్ఞాన విహార హై స్కూల్ ప్రిన్సిపల్ కాశీభట్ల నాగసూర్య తేజకు అత్యున్నత పురస్కారమైన గౌరవ డాక్టరేట్ ను శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ చేతుల మీదగా సోమవారం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ లో నూతనంగా ఏర్పాటు చేయబడిన క్రియేటివ్ మైండ్స్ ఫోరం సంస్థ సీఈఓ ఆజాం సయ్యద్, డిస్ట్రిక్ట్ ఫ్రాంచైజ్ రామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ విజ్ఞాన విహార హై స్కూల్ ప్రిన్సిపల్ కాశీభట్ల నాగ సూర్య తేజను అత్యున్నత పురస్కారమైన గౌరవ డాక్టరేట్ ఎంపిక చేసారు. విద్యారంగంలో విశేష కృషి చేస్తూ, నూతన విద్యా విధానంలో ఎన్నో కొత్త ప్రయోగాలు చేస్తూ, ఆర్టికల్స్ రాస్తూ ముందుకు సాగుతున్న సూర్య తేజని గుర్తించి ఈ గౌరవ డాక్టరేట్ ని అందించామని సంస్థ తెలిపింది. అవనిగడ్డలోని శ్రీ విజ్ఞాన్ విహార పాఠశాల కేంద్రంగా గత మూడు సంవత్సరాలుగా విద్యార్థుల అభివృద్ధికి విశేషమైన కృషి చేశారని తెలిపారు. గౌరవ డాక్టరేట్ పొందిన నాగ సూర్య తేజకు సర్టిఫికెట్ అందిస్తూ పాఠశాలను అభివృద్ధి పథంలో నిలిపి మరిన్ని పురస్కారాలు పొందాలని ఎమ్మెల్యే మండలి ఆకాంక్షించారు. అనంతరం సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొండవీటి ఈశ్వర్ రావు, డా.గుడిసేవ విష్ణు ప్రసాద్ పాల్గొన్నారు. గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ లు పాల్గొని అభినందించారు.

# మెడికల్ కళాశాలకు మణిప్రభాకరరావు మాస్టారి భౌతికకాయం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** తీవ్రమైన గుండెపోటుతో మృతిచెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు కొక్కిలిగడ్డ మణిప్రభాకరరావు మాస్టారి భౌతికకాయాన్ని చిన అవుటుపల్లి మెడికల్ కళాశాలకు కుటుంబ సభ్యులు దానంచేశారు. మరణించిన తర్వాత సైతం తాను పదిమందికీ ఉపయోగపడలనే కోరికను ఆయన జీవించి ఉండగానే సన్నిహితుల వద్ద ప్రస్తావిస్తూ ఉండేవారు. ఈ నేపథ్యంలో ఆయన కోరికపై భౌతికకాయాన్ని చినఅవుటుపల్లి మెడికల్ కళాశాలకు కుటుంబ సభ్యులు, సన్నిహితులు అప్పగించారు. నేత్రదానం చేయగా, ఎల్ విప్రసాద్ ఆసుపత్రి వైద్యులు వచ్చి కార్నియాలు సేకరించారు. తన ఉపాధ్యాయ జీవితంలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దటంతోపాటు మరికొందరిని ఉన్నత చదువులు చదివించి సొంత బిడ్డల్లా చూసుకున్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి మణిప్రభాకరరావు మాస్టారు ఎంతగానో కృషిచేశారు. మణిప్రభాకరరావు భౌతికకాయాన్ని వివిధ రంగాల ప్రముకులు, ప్రజలు, పూర్వవిద్యార్థులు పెద్దఎత్తున సందర్శించి నివాళులు అర్పించారు. సంతాపసభలో ఏపీ సచివాలయ న్యాయశాఖ అధికారి వెలగలపల్లి వెంకటేశ్వరరావు, డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ కుంభా రత్నగిరి, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, దాసి సీతారామరాజు తదితరులు పాల్గొని మణిప్రభాకరరావు సేవలను కొనియాడారు.వైద్య కళాశాల వాహనంలో భౌతికకాయాన్ని తీసుకువెళ్లగా, వక్కలగడ్డ నుంచీ వీడ్కోలు యాత్ర సాగింది. వక్కలగడ్డ, చిట్టూర్పు గ్రామాల్లో అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ మణిప్రభాకరరావుకు వీడ్కోలు పలికారు. చిట్టూర్పు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు మాస్టారి భౌతికకాయానికి నివాళులు అర్పించారు.

## ఏఎంసీ ఛైర్మన్ దంపతులకు సత్కారం



**మొవ్వ ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ :** నూతనంగా మొవ్వ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా నియమింపబడిన కూచిపూడి గ్రామానికి చెందిన దోనేపూడి శివరామయ్య దంపతులను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సోమవారం ఆయన స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శివరామయ్య సేవలను గుర్తించి కూటమి ప్రభుత్వం మార్కెట్ కమిటీ ఛైర్మన్గా నియమించడం ఆనందంగా ఉందని సొసైటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొవ్వ మండల శాఖ అధ్యక్షులు, స్థానిక తహసిల్దార్ కే మస్తాన్, బెల్లంకొండ వెంకటేశ్వరరావు సభ్యులు మద్దాల కామేశ్వరరావు, పాగోలు రమేష్ బాబు టి ముక్తేశ్వరరావు, పి వెంకటేశ్వరరావు, జే హనుమకుమార్ వీఆర్వో కాసిం, జీవి రమణ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులు పొందిన ఉద్యోగులకు, ఉత్తర్వులను అందజేసిన జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నగరంలోని వారి చాంబర్లో ఉమ్మడి కృష్ణా జిల్లాలోని గ్రామ పంచాయతీలలో నాలుగో గ్రేడు పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్న 19 మందికి, జూనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న 18 మందికి మొత్తము 37 మందికి మూడవ గ్రేడు పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి కల్పిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సంబంధిత పదోన్నతులు పొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అందజేశారు ఈ కార్యక్రమంలో డిపిఓ జె అరుణ, ఏవో వి.సీతారామయ్య, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## 5% రాయితీ పొందుటకు సువర్ణ అవకాశం



**నందిగామ,ఏప్రిల్ 7,మేజర్ న్యూస్ :** నందిగామ పురపాలక సంఘ పట్టణ ప్రజలకు ముఖ్య గమనిక కమిషనర్ ఇవి రమణ బాబు తెలిపారు పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ 2025-26 మొదటి, రెండవ అర్ధ సం.నకు సంబందించిన ఆస్థి పన్ను బకాయిలు వన్ టైం సెటిల్మెంట్ పద్ధతిన ఏక మొత్తములో చెల్లింపు చేసి 5% రాయితీ పొందు సువర్ణ అవకాశము కలదు. ఈ సదావకాశము ఏప్రిల్ 30 లోపు పన్ను చెల్లించిన వారికి మాత్రమే వర్తించును. కావున ఈ అవకాశమును సద్వినియోగ పరచుకొని ఏక మొత్తంలో చెల్లింపు చేసి 5% రాయితీ పొందగలమీ ఆస్థిపన్నులు చెల్లించుటకు, మీరు ఎంత పన్ను కట్టాలి మొదలైన వివరములను తెలుసుకొనుటకు సచివాలయంలో గల వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరి వారిని, పురపాలక సంఘ కార్యాలయంలలో గల సిబ్బందిని సంప్రదించగలరు. అదే విధంగా ప్రతిరోజూ (శెలవు దినములలో కూడా) నందిగామ పురపాలక సంఘ కార్యాలయంలలో గల చెల్లించవలసిందిగా కోరారు చెల్లించవలసిందిగా కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 13 అర్జీలు



**నందిగామ ఏప్రిల్ 7 మేజర్ న్యూస్:** నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా రెవిన్యూ డివిజనల్ అధికారి కే బాలకృష్ణ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం అర్జీలు 13 స్వీకరించినట్లు ఆర్డీవో తెలిపారు రెవిన్యూ డిపార్ట్మెంట్ -8 పోలీస్ డిపార్ట్మెంట్ -1పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్-1ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ -1హెల్త్ డిపార్ట్మెంట్ -1మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ -1 సదరు అర్జీలను సంబంధిత అధికారులకు సకాలంలో పరిష్కరించే విధముగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

# నారాయణ స్కూల్లో ఘనంగా ఈ చామ్స్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే - 2025



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సోమవారం నారాయణ స్కూల్లో ఈ చామ్స్ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ గ్రాడ్యుయేషన్ డే అనేది ఆశావాహులైన బాల విద్యార్థులలో ఆనందోత్సాహాలతో కూడిన ప్రాథమిక స్థాయి యొక్క మైలురాయిని దాటిన సంధర్భములో జరుపుకోవడానికి గుర్తించబడిన రోజు, ప్రొఫెసర్ ఆర్ దుర్గా ప్రసాద్, అన్నారునారాయణ స్కూల్ ఈ చామ్స్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంకు గౌరవనీయ ముఖ్య అతిథి కృష్ణా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆర్ దుర్గా ప్రసాద్ విశిష్ట అతిథిలుగా నారాయణ స్కూల్ ఎ జి యం శ్రీనివాస్, జోనల్ కో ఆర్డినేటర్ సీ హెచ్ వీరాంజనేయులు, ఈ చామ్స్ కో ఆర్డినేటర్ జి.లియోనీ,ఈ కిడ్స్ కో ఆర్డినేటర్ సరళ,ప్రిన్సిపాల్ సీ హెచ్ సత్యవేణి, వైస్ ప్రిన్సిపాల్ ఎం దివ్యవాణి ల స్వాగతోత్సవంతో ప్రారంభమైంది. బాల విద్యార్థిని భారతీయ సాంప్రదాయక నృత్యంతో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమములో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమైనవి. ప్రాథమిక స్థాయి విద్యార్థులు వైవిధ్య భరితమైన నృత్యాలతో ఆనందోత్సాహములతో కార్యక్రమములో పాల్గొన్నారు.ప్రిన్సిపాల్ సీ హెచ్ సత్యవేణి సమావేశానికి స్వాగతం పలుకుతూ, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, పిల్లల మధ్య బలమైన అనుబంధాన్ని, నెలకొల్పారు. పాఠశాల ఈ చామ్స్ విద్యార్థుల కోసం నిర్వహించే పాఠ్య, పాఠ్యేతర కార్యక్రమాలను విపులమగా తల్లిదండ్రులకు, విద్యార్థులకు వివరించారు. నారాయణ స్కూల్ హైస్కూల్ విద్యార్థుల కోసం నిర్వహించే కార్యక్రమాలు అన్నిటినీ సవివరముగా సాధించిన విజయాలను వివరిస్తూ తెలిపారు.మచిలీపట్నం నారాయణ స్కూల్ ప్రాథమిక స్థాయి విద్యార్థులు చేసిన ప్రదర్శనలు తల్లి తండ్రులు,అతిథులను ఆనందింప చేసాయి. ముఖ్య అతిథి కృష్ణా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆర్. దుర్గా ప్రసాద్ తన సందేశంలో, ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల ప్రాముఖ్యతను తెలియజేశారు. అద్భుతమైన నృత్య ప్రదర్శనలు చేసిన బాల విద్యార్థులను అభినందించుటయే కాక, బాల గ్రాడ్యుయేట్లను ప్రత్యేకముగా అభినందించారు. పిల్లలో నైతిక విలువలు పెంపొందించే విధముగా పెంచాలని, పని విలువ గుర్తించేటట్లు చూడాలని తల్లితండ్రులుకు, ఉపాధ్యాయులకు సూచించారు.నారాయణ స్కూల్ ఈ చామ్స్ విద్యార్థుల విద్యా నైపుణ్యం,ఇతర ప్రత్యేకతలు వివరిస్తూ ఒక్కొక్కరికి సర్టిఫికెట్లు అతిథుల చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఐదవ తరగతి నుండి ఆరవ తరగతిలోకి ప్రమోట్ కాబడిన విద్యార్థులను ఈ చామ్స్ వైస్ ప్రిన్సిపాల్ దివ్య వాణీ, నారాయణ హైస్కూల్ అకడమిక్ డీన్ కె.శంకర సాంబశివ రావుకి అప్పగించారు.అత్యంత ఆసక్తిగా తల్లి తండ్రులు, ఉపాధ్యాయుల ఎదురుచూస్తున్న క్షణం గ్రాడ్యుయేషన్ డే వేడుక ఉరిమే ఉత్సాహముతో కూడిన చప్పట్లు, ఆనందోత్సాహాల మధ్య అతిథులకు సన్మానము చేశారు.

## ఎమ్మెల్యే సూచనతో రోడ్డుకు మరమ్మత్తులు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చొరవతో లక్ష్మీపురం శివారు చింతలమడ రోడ్డు మరమ్మత్తులకు నోచుకుంటోంది. చింతలమడ గ్రామంలో ఈనెల 11, 12, 13 తేదీల్లో మారెమ్మ తల్లి సంబరాల నేపథ్యంలో ప్రధాన రహదారికి మరమ్మత్తులు చేపట్టారు. ఉత్సవాలకు పెద్దఎత్తున భక్తులు, వాహనాలు రానున్న నేపథ్యంలో లక్ష్మీపురం-చింతలమడ రోడ్డు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్థులు తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులతో, సర్పంచ్ మాట్లాడారు. ఎమ్మెల్యే సూచన మేరకు సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు గుంతలు పూడ్చటానికి గ్రామపంచాయతీ నుంచి రెండు లక్షల రూపాయలు 15వ ఆర్థికసంఘం నిధులను కేటాయించారు. దీంతో పనులు చేపట్టారు. ఈ పనుల్లో గ్రామస్థులు సైతం భాగస్వాములై శ్రమదానం చేశారు. డస్ట్ పోసి గోతులను పూడ్చుతుండగా, వాటరింగ్ చేసి రోలింగ్ చేస్తామని పీఆర్ ఏఈ బి.శ్రీనివాసరావు తెలిపారు.

## శ్రీపృథ్వీశ్వర స్వామి ఆలయానికి భక్తుల తాకిడి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చారిత్రక ప్రసిద్ధినొందిన నడకుదురు శ్రీపృథ్వీశ్వర క్షేత్రానికి భక్తుల రాక రోజురోజుకీ గణనీయంగా పెరుగుతోంది. పశ్చిమ అభిముఖంగా ఉన్న ఆలయం, స్వయంభువుగా వెలిసిన శ్రీపృథ్వీశ్వరస్వామి, పాటలీవృక్షాలు క్షేత్రంలో ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఇటీవల సూర్యాస్తమయాన సూర్యకిరణాలు నేరుగా స్వామివారిపై ప్రసరించటాన్ని గుర్తించి ఆ సమయాన అభిషేకాలు నిర్వహించారు. దీంతో భక్తుల రాక మరింతగా పెరిగింది. సోమవారం పెద్దసంఖ్యలో భక్తులు ఆలయానికి తరలిరాగా, ఆలయ అర్చకులు మామిళ్లపల్లి హేమంత్ కుమార్ స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో యార్లగడ్డ వాసు పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు చేస్తున్నారు.

## ఘంటసాల డాట్ నెట్ నిర్వాహకులు రాజేష్కు ( దుబాయ్) పితృవియోగం



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల డాట్ నెట్ నిర్వాహకులు, రచయిత వేమూరి రాజేష్ తండ్రివేమూరి రామచంద్రరావు ( బంగారం ) సోమవారం మధ్యాహ్నం 2 గం అస్వస్థతతో మరణించారు. గత కాలముగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పలువురు ప్రముఖులు, గ్రామస్తులు, బంధువులు పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సబ్యులకు సానుభూతి తెలియజేశారు.కుమారుడు వేమూరి రాజేష్ నేడు దుబాయ్ నుండి ఘంటసాల వస్తున్నారు. అంతిమయాత్ర మధ్యాహ్నం 2 గం ఘంటసాల గ్రామం లో వారి స్వగృహం నుండి అంతిమయాత్ర జరుగునని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## ఘనంగా నర్వనేని మురళి జన్మదిన వేడుకలు



**నందిగామ ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ :** నందిగామ ప్రముఖ వ్యాపారవేత్త నర్వనేని మురళి పుట్టినరోజు సందర్భంగా మురళి మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ కార్యక్రమం అనంతరం పలువురు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంతరం మాగల్లు గ్రామంలో కేకే వృద్ధాశ్రమంలో అన్నవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మురళి మిత్రబృందం వివిధ రాజకీయ పార్టీల నాయకులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఇనాం సమస్యలపై రాటకొండ కోటేశ్వరావు కృషి



**నందిగామ ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ :** ముఖ్య మంత్రి నారా చంద్రబాబు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షాకి ఈనాం భాధితులు పడుతున్న సమస్యలను వివరించి భాధితులను ఆదుకోవా లని వినతిపత్రం రాష్ట్ర ఈనాం భాధితుల సంఘం అధ్యక్షులు, రాష్ట్ర రైతు సంఘం నాయకులు రాటకొండ. రామ కోటేశ్వరరావు అందజేశారు. ముఖ్య మంత్రి, కలెక్టర్ సమస్యను విని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు రామ కోటేశ్వరావు తెలిపారు.

# సంపద సృష్టించడం ద్వారానే సంక్షేమ పథకాలు అమలు





### జీడీపీలో రాష్ట్రాన్ని రెండో స్థానంలో నిలబెట్టిన చంద్రబాబు

### 3వ డివిజన్‌లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ కామినేని నగర్ స్విమ్మింగ్ పూల్ ఏరియాలో శాసనసభ్యులు గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ రూ.15 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ శంకుస్థాపన చేశారు. డివిజన్ లోని నిరుపేద కుటుంబానికి చెందిన పార్టీ కార్యకర్త జి. గోవింద రాజులు స్వయం ఉపాధి నిమిత్తం రూ.20 వేలు విలువ చేసే ఫ్లాట్ ఫారం రిక్షాను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తన సొంత నిధులతో ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 10 నెలల పాలనలోనే మన రాష్ట్ర జీడీపీని దేశంలో 2వ స్థానానికి చేర్చారని చెప్పారు. వృద్ధి రేటు తో పాటు అభివృద్ధి లో కూడా రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలపడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే రాష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకు వెళ్ళడానికి, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి, యువతకు ఉద్యోగాల కల్పనపైన దృష్టి పెట్టారని చెప్పారు. ఇలా అన్ని అంశాల్లోనూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో సంపదను సృష్టించి వాటి ద్వారా మాత్రమే సంక్షేమ పథకాలను అమలు చేయాలని చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. అప్పులు చేసి వాటి ద్వారా అభివృద్ధి, సంక్షేమం చేయడం కాకుండాసంపద సృష్టించడం ద్వారానే సంక్షేమ పథకాలు అమలు చేయాలని చంద్రబాబు నాయుడు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని అన్నారు. దానిలో భాగంగానే రాష్ట్రానికి అనేక కొత్త పరిశ్రమలు తీసుకు వచ్చారని, తద్వారా వేల సంఖ్యలో కొత్త ఉద్యోగాలు వచ్చాయని, మరిన్ని కొత్త పరిశ్రమలు త్వరలో రాష్ట్రానికి రానున్నాయని చెప్పారు. ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాల కల్పన తోపాటు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడానికి కూడా కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వృద్ధిరేటు మైనస్ లో ఉందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి మొదలైందనడానికి ఆర్థిక రంగంలో జీడీపీ దేశంలో రెండో స్థానానికి వెళ్లడమే నిదర్శనమని ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ చెప్పారు. రాష్ట్రంలోని ప్రజల అవసరాలు తీర్చడంతో పాటు భవిష్యత్ తరాలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కూడా కల్పించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్రంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మనం అందరం మద్దతుగా నిలబడాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. కాలనీ పెద్దలు గుళ్ళపల్లి నారాయణరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ మూడవ డివిజన్ ను దత్తత తీసుకొని డివిజన్ లోని అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నారని చెప్పారు. కాలనీ లోని అన్ని రహదారులను సీసీ రోడ్లుగా నిర్మాణం చేశారని. కాలనీలోని అన్ని పార్కులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా వాటిలో జిమ్ పరికరాలను కూడా ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. కామినేని నగర్ లోని పార్కును మోడల్ పార్కుగా తీర్చిద్దడానికి ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ కృషి చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా మహానాడు రోడ్డు సైడ్ డ్రైయిన్ల నిర్మాణం, గుంటతిప్ప డ్రెయిన్ నిర్మాణం, పంట కాలువను కుదించి నిర్మాణం చేయడానికి కూడా అవసరమైన నిధులను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సమకూర్చి సిద్ధంగా ఉంచారని చెప్పారు. గుంటతిప్ప డ్రెయిన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ ఒక యజ్ఞం మాదిరిగా చేపట్టారని అన్నారు. త్వరలోనే ఆ పనులు కూడా ప్రారంభమవుతాయని అన్నారు. కాలనీలోని రోడ్ల నిర్మాణానికి కాలనీ పెద్దలపై ఒత్తిడి తెచ్చి అడిగి మరీ లెటర్లు తీసుకొని కాలనీలోనే అన్ని రహదారులను, డ్రైయిలను నిర్మాణం చేస్తున్నారని చెప్పారు. కాలనీలో అభివృద్ధి పనులను చేయిస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కు కాలనీవాసులు అందరి తరపున ప్రత్యేకంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాడి బాబురావు,గుత్తికొండ మోహన రావు, జి కృష్ణమోహన్ రావు, కృష్ణ ప్రసాద్, పోతినీడు సీతారామయ్య, రాజనాల సురేష్, గుంజు ఏసు, దాడిసుబ్బారావు, గద్దె రమేష్, కార్పొరేషన్ ఇ. ఇ సామ్రాజ్యం, ఏ.ఇ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బీజేపీ 45వ ఆవిర్భవ దినోత్సవం

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా బీజేపీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, ఈ ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సారథ్యం వహించిన పార్టీ కేదారేశ్వరపేట అధ్యక్షుడు లావిన్ బాబుకి, సెక్రటరీ నున్న కృష్ణకి, సీనియర్ నాయకులకు, మహిళా నాయకురాళ్లకు స్థానిక ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అధ్యక్షుడు లావిన్ బాబు మాట్లాడుతూ ఈరోజు కేవలం జెండా ఆవిష్కరణకే పరిమితం కాదని, ఇది మనం పార్టీ పట్ల అంకిత భావంతో ఉన్నదాన్ని, దేశ సేవకు సిద్ధంగా ఉన్నదాన్ని తెలియజేసే రోజని అన్నారు. కేదారేశ్వరపేటలో కొత్తగా ఏర్పడిన బూత్ కమిటీల ద్వారా పార్టీని బలోపేతం చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో 34, 35, 56 డివిజన్లలో మన కార్యకర్తలు మరింత చురుకుగా పనిచేసి, ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించాలని అన్నారు. మన పార్టీ సంకల్పం - సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ - ఈ విధంగా ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం కృషి చేయడమే మన లక్ష్యం అన్నారు. మన నాయకత్వం ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా పెట్టుకుని పని చేస్తోందని, మన రాష్ట్రంలో, మన జిల్లాలో కూడా ప్రజలకు ప్రభుత్వ పథకాల లబ్ధిని అందించేందుకు ప్రతి కార్యకర్త ఆత్మీయంగా ముందుకు రావాలన్నారు.

### రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో

## సత్తా చాటిన నున్న హైస్కూల్ విద్యార్థులు

### ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో ఎన్‌టీఆర్ జిల్లాకు రెండోస్థానం



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా కేంద్రం రాజమహేంద్రవరంలో ఈ నెల 5, 6 తేదీలలో ఆంధ్ర ప్రదేశ్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల రెజ్లింగ్ (కుస్తీ) పోటీలలో విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పతకాల పంట పండించారు. అండర్ - 15, అండర్ - 20 బాలుర, బాలికల విభాగాలలో మొత్తం తొమ్మిది పతకాలను పాఠశాల విద్యార్థులు సాధించారు. దీంతో రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో ఎన్‌టీఆర్ జిల్లా రెండోస్థానంలో నిలిచింది. పాఠశాలకు చెందిన జీ శైలజ, బీ హేమంత్ సాయి తేజ కుస్తీ పోటీలలో బంగారు పతకాలు సాధించారు. అలాగే టీ స్నేహలత, డీ దీపిక, డీ సంతోష్ రజత పతకాలను కైవసం చేసుకోగా, సీహెచ్ బిందు, టీ వీణా మాధురీ, టీ చిట్టిమ్మ, కె శుశాంత్ కాంస్య పతకాలను సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన క్రీడాకారులను హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి సోమవారం అభినందించారు. అలాగే రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ టీ శ్రీలతను కూడా ఆయన అభినందించారు. నున్న హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ కారణంగా ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో ఎన్‌టీఆర్ జిల్లాకు రెండోస్థానం లభించడం హర్షణీయమన్నారు.



## మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చింతకోళ్ల వాసులకు తాగునీరు

**కోడూరు మేజర్ న్యూస్ :** అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చింతకోళ్ల గ్రామానికి తాగునీరు అందచేశారు. సోమవారం కోడూరు మండలం చింతకోళ్ల గ్రామస్థులకు ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీరు అందచేశారు. వేసవిలో అవనిగడ్డ నియోజకవర్గంలోని సముద్ర, నదీ తీర గ్రామాల్లో ఎదురయ్యే తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తన తండ్రి, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు జ్ఞాపకార్ధం ఏర్పాటు చేసిన మండలి ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమం చేపట్టారు. తాగునీటి సరఫరా కార్యక్రమాన్ని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.

## ఈ- శ్రమ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోండి..



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** సంఘటిత, అసంఘటిత రంగాలలోని కార్మికులతో పాటు ఓలా, బ్లింకిట్, స్విగ్గి, జోమోటో వంటి అన్‌లైన్ ప్లాట్ ఫాం కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కోరారు. కేంద్ర రాష్ట్ర కార్మిక శాఖలు, సంఘటిత, అసంఘటిత రంగాలలోని కార్మికులతో పాటు ఓలా, బ్లింకిట్, స్విగ్గి, జోమోటో వంటి ఆన్‌లైన్ ప్లాట్ ఫాం కార్మికులు, గిగ్ కార్మికులు ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకునేందుకు ఈనెల 17వ తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక నమోదు శిబిరాలపై కార్మిక శాఖ రూపొందించిన అవగాహన పోస్టర్లను సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అసంఘటిత రంగాల కార్మికులక సామాజిక భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ పథకాలను చేరువ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-శ్రమ్ పోర్టల్‌ను ప్రారంభించిందన్నారు. ఆన్‌లైన్ ప్లాట్ ఫాం కార్మికులు, గిగ్ కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన (ఏపీ పీయంజేఏవై) పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లా వ్యాప్తంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో నేటి నుండి ఈనెల 17వ తేది వరకు నిర్వహించే ప్రత్యేక నమోదు శిబిరాలలో సంబంధిత కార్మికులు తప్పనిసారిగా పాల్గొన్ని ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కల్పిస్తున్న ఆరోగ్య, సంక్షేమ, ఆర్థిక (ఎక్స్ గ్రేషియా) ప్రయోజనాలను పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ-శ్రమ్ పోర్టల్ నమోదులో కార్మికులకు ఎదురయ్యే ఇబ్బందులు, సలహాలు, సూచనలు, ఇతర వివరాలకు జిల్లా కార్మిక శాఖ కార్యాలయంలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. అవగాహన పోస్టర్ విడుదల కార్యక్రమంలో డిఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, ఉపకార్మిక కమీషనర్ సిహెచ్ ఆషారాణి, డిఆర్‌డిఏ పిడి నాంచారయ్య, నగర పాలక సంస్థ యుసిడిపివో వెంకటనారాయణ పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999